కష్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్

కష్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

సంపుటి - 01 సంచిక -100 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 18-04-2026 శనివారం పేజీలు : 6

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటులో బ్రేక్!

- రోజంతా సుదీర్ఘ చర్చ.. చివరకు వీగిపోయిన కీలక బిల్లు
- లోక్‌సభలో రోజంతా కొనసాగిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ.
- దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కోసమే ఈ బిల్లు అని అమిత్ షా స్పష్టీకరణ.
- బిల్లులో స్పష్టత లేదని, ఓటు బ్యాంకు రాజకీయమని రాహుల్ గాంధీ ధ్వజం.
- నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడంపై తీవ్ర అభ్యంతరాలు.
- సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం.
- ఓటింగ్ సమయంలో అవసరమైన బలం లేక వీగిపోయిన బిల్లు.
- దశాబ్దాల కల మళ్లీ అసంపూర్తిగానే మిగిలిపోయిందని ఆవేదన.
- దేశవ్యాప్త చర్చకు సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలు.



**న్యూఢిల్లీ (బీఎన్ఎస్): మహిళా సాధికారత దిశగా ముందడుగు పడుతుందని భావించిన 'మహిళా రిజర్వేషన్ సహిత నియోజకవర్గాల పునర్విభజన బిల్లు' లోక్‌సభలో వీగిపోయింది. ఉదయం నుంచి రాత్రి వరకు పక్ష, ప్రతిపక్షాల మధ్య వాడివేడి చర్చ సాగింది. అధికార పక్షం బిల్లు ఆవశ్యకతను నొక్కిచెప్పగా, ప్రతిపక్షాలు బిల్లులోని లోపాలను ఎత్తిచూపాయి. చివరకు ఓటింగ్ అనంతరం బిల్లు వీగిపోవడంతో మహిళా లోకం నిరాశకు గురైంది.**

మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ ప్రారంభమైనప్పటి నుండి సభలో ఉత్కంఠ నెలకొంది. నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపడి ఉన్న ఈ కీలక బిల్లుపై సభ్యులందరూ తమ అభిప్రాయాలను బలంగా వినిపించారు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడమే ధ్యేయమని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, ఆ ప్రక్రియలో ఉన్న సాంకేతిక అంశాలపై చర్చ తీవ్రస్థాయికి చేరింది.

### అమిత్ షా ధీటైన సమాధానం

కేంద్రం తరపున హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషించాలన్నదే ప్రధాని మోదీ సంకల్పమని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని పనిని తాము చేస్తున్నామని, పునర్విభజన ద్వారా శాస్త్రీయంగా రిజర్వేషన్లు అమలు చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. మహిళల హక్కుల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

### ప్రతిపక్షాల తరపున రాహుల్ గర్జన

ప్రతిపక్షాల తరపున చర్చను ముందుండి నడిపించిన రాహుల్ గాంధీ, ఈ బిల్లు కేవలం ఎన్నికల స్టంట్ అని విమర్శించారు.

మిగతాది 2 లో

# ఉత్తరాంధ్ర ప్రగతిలో మరో మైలురాయి

## రాంబిల్లిలో భారీ మెగా బ్యాటరీ ప్లాంట్...!




2 లో

న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): రాష్ట్రాన్ని గ్లోబల్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకొస్తోంది. ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసింది. ప్రగతిలో ఉత్తరాంధ్రకు పెద్ద వేస్తోంది. ఇప్పటికే పలు పరిశ్రమలను తీసుకొచ్చింది.


# లోక్‌సభలో విపక్షాల ఆందోళన

## మహిళా రిజర్వేషన్ల గెజిట్ నోటిఫికేషన్‌పై రచ్చ



2 లో

# అనకాపల్లిలో భూప్రకంపనలు



2 లో

# కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం రేవంత్ భేటీ

## ధాన్యం సేకరణపై కీలక రిక్వెస్ట్!



న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఢిల్లీలో కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం సేకరణ అంశంపై వారు కేంద్ర మంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా 2025-26 యాసంగి సీజన్‌కు సంబంధించి రాష్ట్రం నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్డ్ ధాన్యాన్ని సేకరించాలని సీఎం రేవంత్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇక ప్రస్తుత సీజన్‌లో తెలంగాణలో ధాన్యం దిగుబడి అంచనాలకు మించి ఉంటుందని వారు వివరించారు. ఈ సీజన్‌లో సుమారు 90 లక్షల మెట్రిక్ టన్నుల పంట వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

2 లో

# కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతులపై సర్కార్ కీలక నిర్ణయం




2 లో

న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని కీలక బ్యారేజీల పునరుద్ధరణపై తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు, శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు భారీ కసరత్తును ప్రారంభించింది. ఇందులో భాగంగా పనుల సమన్వయం, పర్యవేక్షణ కోసం ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నీటిపారుదల, టన్నెలింగ్ నిపుణుడు, రిటైర్డ్ ఆర్మీ అధికారి కల్నల్ పరిక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా ఈ కమిటీని ఏర్పాటు చేశారు. మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను సమన్వయం చేయడం, నిర్ణీత కాలవ్యవధిలో ప్రాజెక్టును తిరిగి వినియోగంలోకి తీసుకురావడం ఈ కమిటీ పని. వారానికి రెండుసార్లు సమావేశమై పురోగతిని ఈ కమిటీ సమీక్షిస్తుంది.

# డీలిమిటేషన్ ఓ రాజకీయ డీమానిటైజేషన్

## : ఎంపీ శశిథరూర్



న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): డీలిమిటేషన్ అనేది పొలిటికల్ డీమానిటైజేషన్ లాంటిదని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ వల్ల లోక్‌సభ, రాజ్యసభ మధ్య బ్యాలెన్స్ తప్పుతుందని, ఇక డీలిమిటేషన్ బిల్లు వల్ల మహిళా రిజర్వేషన్ బిల్లు బంధీ అవుతుందని ఆయన అన్నారు. శుక్రవారం లోక్‌సభలో ఎంపీ శశిథరూర్ బిల్లులపై చర్చ సందర్భంగా మాట్లాడారు.

# వైఎస్ జగన్‌కు సీబీఐ కోర్టు గ్రీన్ సిగ్నల్




2 లో

న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సీబీఐ ప్రత్యేక కోర్టు లో ఊరట లభించింది. విదేశీ పర్యటనకు వెళ్లేందుకు ధర్మాసనం అనుమతినిచ్చింది. ఈ నెల 20 నుంచి మే 15 వరకు సుమారు రెండు వారాల పాటు ఆయన యూరప్, యూకే దేశాల్లో పర్యటించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే కేసుల నేపథ్యంలో దేశం దాటొద్దన్న నిబంధనల మేరకు ఆయన కోర్టును ఆశ్రయించారు. జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పర్యటన నిమిత్తం విదేశాలకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ ఆయన సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

### కొన్ని నిబంధనలతో గ్రీన్ సిగ్నల్

దీంతో ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు కొన్ని నిబంధనలతో ఈ విదేశీ పర్యటనకు అంగీకరించింది. తన పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, బస చేసే ప్రదేశాల వివరాలు, ఫోన్ నంబర్లను సీబీఐకి, కోర్టుకు సమర్పించాలని సూచించింది.అలాగే పర్యటనకు సంబంధించి రూ. 1 లక్ష పూచీకత్తుగా సమర్పించాలని కోర్టు పేర్కొంది.

# మహిళపై జమ్మికుంట ఎస్సై లైంగికదాడి



2 లో

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటులో బ్రేక్!



మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గాల పునర్విభజనను మహిళా రిజర్వేషన్లతో ఎందుకు ముడిపెట్టారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే రిజర్వేషన్లు అమలు చేయకుండా, భవిష్యత్తుకు వాయిదా వేయడం మహిళలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు.

పునర్విభజనపై నెలకొన్న ప్రతిష్టంభన

ఈ బిల్లులో ప్రధానంగా నియోజకవర్గాల పునర్విభజన అంశం చర్చనీయాంశంగా మారింది. జనాభా ప్రాతిపదికన సీట్ల సంఖ్య పెంచిన తర్వాతే రిజర్వేషన్లు అమలు చేయడం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం ఇచ్చిన వివరణలు ప్రతిపక్షాలను సంతృప్తి పరచలేకపోయాయి.

సాయంత్రం వరకు కొనసాగిన ఉత్కంఠ

సభ ప్రారంభమైనప్పటి నుంచి భోజన విరామం వరకు, ఆ తర్వాత కూడా చర్చ నిరంతరాయంగా సాగింది. వివిధ పార్టీల ప్రతినిధులు మహిళా రిజర్వేషన్ల చరిత్రను గుర్తు చేస్తూనే, ప్రస్తుత బిల్లులోని లోపాలను ఎండగట్టారు. ముఖ్యంగా ఓబీసీ కోటాపై ప్రతిపక్షాలు పట్టుబట్టడం చర్చను మరో మలుపు తిప్పింది.

ఓటింగ్ ప్రక్రియలో ఊహించని మలుపు

సుదీర్ఘ చర్చ అనంతరం స్పీకర్ ఓటింగ్ నిర్వహించారు. బిల్లు ఆమోదానికి అవసరమైన మెజారిటీని సాధించడంలో ప్రభుత్వం విఫలమైంది. సభ్యుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడం, కొన్ని మిత్రపక్షాలు కూడా వ్యతిరేకించడంతో బిల్లు వీగిపోయినట్లు స్పీకర్ అధికారికంగా ప్రకటించారు.


రాజకీయ పార్టీల పరస్పర ఆరోపణలు

బిల్లు వీగిపోవడానికి ప్రతిపక్షాలే కారణమని అధికార పక్షం ఆరోపించగా, ప్రభుత్వం కావాలనే అసంబద్ధమైన నిబంధనలతో బిల్లును ప్రవేశపెట్టిందని ప్రతిపక్షాలు ప్రత్యారోపణలు చేశాయి. రాజకీయ ప్రయోజనాల కోసం మహిళల ఆకాంక్షలను బలిపీఠం ఎక్కించారని ఇరు పక్షాలు విమర్శించుకున్నాయి.

అసంపూర్తిగా మిగిలిన మహిళా స్వప్నం

బిల్లు వీగిపోవడంతో చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు పొందాలన్న మహిళల కల మరోసారి వాయిదా పడింది. గడిచిన మూడు దశాబ్దాలుగా ఈ బిల్లు ఏదో ఒక కారణంతో ఆగిపోతూనే ఉంది. ఈసారి కూడా అదే ఫలితం రావడంతో మహిళా సంఘాలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ బిల్లు మళ్లీ ఎప్పుడు పట్టాలెక్కుతుందో వేచి చూడాలి.

## లోక్‌సభలో విపక్షాల ఆందోళన.. మహిళా రిజర్వేషన్ల గెజిట్ నోటిఫికేషన్‌పై రచ్చ



న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): లోక్‌సభ లో మహిళా రిజర్వేషన్ల అంశంపై చర్చ జరుగుతున్న వేళ సభలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మహిళా రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం హడావుడిగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని విపక్ష ఎంపీలు తీవ్రంగా ఖండించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై సభలో ఇంకా పూర్తిస్థాయి చర్చ జరుగుతుండగానే, బయట గెజిట్ నోటిఫికేషన్ ఎలా విడుదల చేస్తారని విపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇది పార్లమెంటరీ నిబంధనలకు విరుద్ధమని, సభలో చర్చకు విలువే లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపిస్తూ విపక్ష ఎంపీలు సభ మధ్యలోకి వచ్చి నినాదాలు చేశారు.

నిరసనల మధ్యే కొనసాగుతున్న చర్చ..

విపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి నిరసనలు తెలుపుతున్నప్పటికీ, స్పీకర్ ఓం బిర్లా సభను కొనసాగించారు. విపక్షాల నినాదాల నడుమే మహిళా రిజర్వేషన్లపై చర్చ సాగుతోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసేలా ఉందని విపక్షాలు ధ్వజమెత్తుతున్నాయి. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించే ఈ బిల్లుపై ఏకాభిప్రాయం సాధించాల్సిన సమయంలో ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

## ఉత్తరాంధ్ర ప్రగతిలో మరో మైలురాయి రాంబిల్లిలో భారీ మెగా బ్యాటరీ ప్లాంట్...!

మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు అనకాపల్లి జిల్లా రాంబిల్లి వేదికగా రూ. 8,175 కోట్ల భారీ పెట్టుబడితో లిథియం అయాన్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచస్థాయి అత్యాధునిక సాంకేతికతతో ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనుంది. భవిష్యత్ ఇంధన అవసరాలకు వెన్నెముకగా నిలపడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చేయనుంది. పర్యావరణ హితమైన ఇంధన వనరుల తయారీలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది.

కేవలం పెట్టుబడులకే పరిమితం కాకుండా...

అయితే ఈ మెగా ప్రాజెక్టు కేవలం పెట్టుబడులకే పరిమితం కాకుండా, వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు స్పష్టం చేసింది. ఉత్తరాంధ్ర ప్రాంతం ఆర్థికంగా మరింత బలోపేతం కానుందని తెలిపింది. స్థానిక యువతకు అంతర్జాతీయ స్థాయి సాంకేతికతపై శిక్షణ, ఉపాధి లభించనున్నట్లు వెల్లడించింది. రాంబిల్లిలో అడుగుపెట్టబోతున్న ఈ దిగ్గజ యూనిట్ ప్రాంతీయ అభివృద్ధికి కొత్త వేగాన్ని అందించనుందని ప్రభుత్వం పేర్కొంది.

## డీలిమిటేషన్ ఓ రాజకీయ డీమానిటైజేషన్: ఎంపీ శశిథరూర్



న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): డీలిమిటేషన్ అనేది పొలిటికల్ డీమానిటైజేషన్ లాంటిదని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ వల్ల లోక్‌సభ, రాజ్యసభ మధ్య బ్యాలెన్స్ తప్పుతుందని, ఇక డీలిమిటేషన్ బిల్లు వల్ల మహిళా రిజర్వేషన్ బిల్లు బంధీ అవుతుందని ఆయన అన్నారు. శుక్రవారం లోక్‌సభలో ఎంపీ శశిథరూర్ బిల్లులపై చర్చ సందర్భంగా మాట్లాడారు. డీలిమిటేషన్ ప్రక్రియతో మహిళా రిజర్వేషన్‌ను లింకు చేయవద్దు అని అన్నారు. డీలిమిటేషన్ బిల్లులో మూడు లోపాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. డీలిమిటేషన్‌పై చాలా విస్తృత స్థాయిలో చర్చలు జరగాలన్నారు. చిన్న, పెద్ద రాష్ట్రాల మధ్య అంతరాన్ని చూడాలన్నారు. ఇక జనాభాను నియంత్రించిన రాష్ట్రాల గురించి ఆలోచించాలన్నారు. డీలిమిటేషన్ బిల్లును ఆగమాగం పాస్ చేయాల్సిన అవసరం లేదన్నారు.

డీమానిటైజేషన్(నోట్ల రద్దు) సమయంలో ప్రభుత్వం గాబరాపడిందని, ఇప్పుడు డీలిమిటేషన్ పేరుతో ఆగమేఘాల మీద రాజకీయ డిమానిటైజేషన్‌కు పాల్పడుతోందని ఆరోపించారు. హోంమంత్రి అమిత్ షా ప్రతిపాదించిన 50 శాతం ఫార్ములా అంశాన్ని ఎంపీ శశిథరూర్ విమర్శించారు. మంత్రి ప్రకటన ప్రమాదకర రాజకీయ ప్రకటనగా ఉందని, అదేమీ శాసనపరమైన గ్యారెంటీలా లేదన్నారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 850 సీట్లకు పెంచడం జరిగేపనిలా లేదని, దానికి తగినట్లు రాజ్యసభ సామర్థ్యాన్ని కూడా పెంచాలన్నారు. తమ పార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తుందని, కానీ డీలిమిటేషన్ బిల్లును మాత్రం వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.

## వైఎస్ జగన్‌కు సీబీఐ కోర్టు గ్రీన్ సిగ్నల్

న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సీబీఐ ప్రత్యేక కోర్టు లో ఊరట లభించింది. విదేశీ పర్యటనకు వెళ్లేందుకు ధర్మాసనం అనుమతినిచ్చింది. ఈ నెల 20 నుంచి మే 15 వరకు సుమారు రెండు వారాల పాటు ఆయన యూరప్, యూకే దేశాల్లో పర్యటించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే కేసుల నేపథ్యంలో దేశం దాటొద్దన్న నిబంధనల మేరకు ఆయన కోర్టును ఆశ్రయించారు. జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పర్యటన నిమిత్తం విదేశాలకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ ఆయన సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

కొన్ని నిబంధనలతో గ్రీన్ సిగ్నల్

దీంతో ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు కొన్ని నిబంధనలతో ఈ విదేశీ పర్యటనకు అంగీకరించింది. తన పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, బస చేసే ప్రదేశాల వివరాలు, ఫోన్ నంబర్లను సీబీఐకి, కోర్టుకు సమర్పించాలని సూచించింది. అలాగే పర్యటనకు సంబంధించి రూ. 1 లక్ష పూచీకత్తుగా సమర్పించాలని కోర్టు పేర్కొంది. అంతేకాదు విదేశాల నుంచి తిరిగి వచ్చిన వెంటనే కోర్టుకు హాజరుకావాలని, ఒకవేళ నేరుగా రాలేకపోతే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరై తన రాకను ధృవీకరించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

గతంలోనూ ఇదే మాదిరి...

కాగా గతంలోనూ జగన్ విదేశాలకు వెళ్లినప్పుడు ఇలాంటి అనుమతులనే కోర్టు ద్వారా తీసుకున్నారు. కానీ ఈసారి సీబీఐ కోర్టు మరింత పకడ్బందీగా షరతులను విధించింది. ప్రధానంగా విచారణలో ఉన్న కేసులకు సంబంధించి సాక్షులను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభావితం చేయకూడదని, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించకూడదని న్యాయస్థానం జగన్‌కు గట్టిగా ఆదేశాలు జారీ చేసింది.

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం రేవంత్ భేటీ.. ధాన్యం సేకరణపై కీలక రిక్వెస్ట్!



న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఢిల్లీలో కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం సేకరణ అంశంపై వారు కేంద్ర మంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా 2025-26 యాసంగి సీజన్‌కు సంబంధించి రాష్ట్రం నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్డ్ ధాన్యాన్ని సేకరించాలని సీఎం రేవంత్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఇక ప్రస్తుత సీజన్‌లో తెలంగాణలో ధాన్యం దిగుబడి అంచనాలకు మించి ఉంటుందని వారు వివరించారు. ఈ సీజన్‌లో సుమారు 90 లక్షల మెట్రిక్ టన్నుల పంట వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ధాన్యం సేకరణ సజావుగా సాగాలంటే ఎఫ్‌సీఐ ద్వారా కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని, నిల్వ సామర్థ్యం పెంపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు, రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా సీఎం వివరించారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ, రాష్ట్ర విజ్ఞప్తులను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతులపై సర్కార్ కీలక నిర్ణయం



న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని కీలక బ్యారేజీల పునరుద్ధరణపై తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు, శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు భారీ కసరత్తును ప్రారంభించింది. ఇందులో భాగంగా పనుల సమన్వయం, పర్యవేక్షణ కోసం ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నీటిపారుదల, టన్నెలింగ్ నిపుణుడు, రిటైర్డ్ ఆర్మీ అధికారి కల్నల్ పరీక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా ఈ కమిటీని ఏర్పాటు చేశారు. మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను సమన్వయం చేయడం, నిర్ణీత కాలవ్యవధిలో ప్రాజెక్టును తిరిగి వినియోగంలోకి తీసుకురావడం ఈ కమిటీ పని. వారానికి రెండుసార్లు సమావేశమై పురోగతిని ఈ కమిటీ సమీక్షిస్తుంది. ప్రతిరోజూ జరిగే పనులపై రోజువారీ పురోగతి నివేదికలను సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది.

మే 30వ తేదీ లోపు కసరత్తు పూర్తి..

వర్షాకాలం ప్రారంభం కాకముందే కీలకమైన పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం డెడ్‌లైన్ విధించింది. బ్యారేజీల పునాదుల పటిష్టతను తెలుసుకోవడానికి మే 30వ తేదీ లోపు జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు. సెంట్రల్ వాటర్ కమిషన్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలు, అనుమతుల మేరకు మాత్రమే ఈ మరమ్మతు పనులు సాగనున్నాయి. ముందుగా అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, మేడిగడ్డను పాక్షికంగానైనా వినియోగంలోకి తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

## అనకాపల్లిలో భూప్రకంపనలు

న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): అనకాపల్లి జిల్లాలో అర్ధరాత్రి సమయంలో స్వల్ప భూప్రకంపనలు సంభవించాయి.. రాత్రి 12 గంటల 30 నిమిషాల సమయంలో కొన్ని సెకన్ల పాటు ఈ ప్రకంపనలు సంభవించినట్లు ప్రజలు చెబుతున్నారు. దీంతో ఒక్కసారిగా ప్రజల్లో ఆందోళన నెలకొంది. అనకాపల్లి పట్టణం పరిసర ప్రాంతాలతో పాటు సమీప గ్రామాల్లో కూడా ప్రకంపనల ప్రభావం కనిపించినట్లు సమాచారం. ఇళ్లలోని కొన్ని సామాగ్రి స్వల్పంగా కదిలినట్లు స్థానికులు పేర్కొన్నారు. కొంతమంది నిద్రలో ఉండగానే మంచాలు, ఫర్నిచర్ స్వల్పంగా కంపించినట్లు తెలిపారు. ప్రకంపనలు తక్కువ స్థాయిలో ఉండటంతో ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని సమాచారం. అయితే అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ప్రజలు ఇళ్ల బయటకు వచ్చి పరిస్థితిని గమనించారు. ఇప్పటివరకు ఈ భూప్రకంపనలపై అధికారికంగా ఎలాంటి నమోదు కాలేదని తెలుస్తోంది. భూకంప పరిశీలనా కేంద్రాల నుంచి కూడా ఇంకా స్పష్టమైన సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ ఘటనపై అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

## ఫేస్‌బుక్‌లో పరిచయమైన మహిళపై జమ్మికుంట ఎస్సై లైంగికదాడి

న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఓ మహిళపై ఎస్సై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఇంటికి వెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ దారుణం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఎస్సై శ్రీకాంత్‌కు 2025లో ఫేస్‌బుక్‌లో ఒక మహిళ పరిచయమైంది. ఇద్దరూ చాటింగ్ చేసుకునే క్రమంలో సదరు మహిళ భర్త చనిపోయాడని ఎస్సై తెలుసుకున్నాడు. అనంతరం ఓ కేసు పనిమీద హనుమకొండ వెళ్లినప్పుడు ఫోన్ చేసి లొకేషన్ పంపించాలని కోరాడు. అందుకు ఆమె కూడా సానుకూలంగా స్పందించి.. లొకేషన్ పంపించింది. దీంతో మహిళ ఇంటికి వెళ్లిన ఎస్సై శ్రీకాంత్ ఆమెపై అత్యాచారం చేశాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా, ఎస్సై శ్రీకాంత్ 15 రోజుల క్రితమే జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించినట్లు తెలుస్తోంది.

## ఘోర ప్రమాదం: ఆరుగురు సజీవ దహనం



న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): కర్ణాటకలోని యాదగిరి జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం సురపుర తాలూకా దేవాపూర్ సమీపంలో ఓ ప్రైవేట్ బస్సు, కారు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో, అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. యాదగిరి నుంచి రాయచూర్ వైపు వెళ్తున్న కారు, బెంగళూరు నుంచి కలబురగి వైపు వస్తున్న ప్రైవేట్ బస్సును దేవాపూర్ సమీపంలో ఢీకొట్టింది. ఢీకొన్న వేగానికి కారు ఇంజిన్‌లో మంటలు అంటుకొని సెకన్ల వ్యవధిలోనే వాహనం మొత్తం వ్యాపించాయి. లోపల ఉన్నవారు బయటకు వచ్చే అవకాశం కూడా లేకుండా పోయింది. ఈ దుర్ఘటనలో కారులో ఉన్న ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మహిళలు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. వీరంతా సిర్వార్ గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. కారులో చిక్కుకున్న మరో ఇద్దరిని స్థానికులు ధైర్యంగా రక్షించి ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కారుతో పాటు బస్సు కూడా పూర్తిగా కాలి బూడిదైపోయింది.

సహాయక చర్యలు...

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికే కారు పూర్తిగా అస్థిపంజరంలా మారిపోయింది. బస్సు కూడా పాక్షికంగా దగ్ధమైంది. సురపుర పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మృతుల కుటుంబాల్లో ఈ ఘటన తీరని విషాదాన్ని నింపింది.

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బిగ్ షాక్



న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి పౌరసత్వ వివాదంలో చట్టపరమైన చిక్కులు ఎదురయ్యాయి. ఆయనపై ద్వంద్వ పౌరసత్వం (బ్రిటిష్ పౌరసత్వం) ఆరోపణల నేపథ్యంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని లక్నోలోని ఎంపీ-ఎంఎల్‌ఏ కోర్టు పోలీసులను ఆదేశించింది. గతంలో ఇదే పిటిషన్‌ను కింది కోర్టు తిరస్కరించగా, తాజా విచారణలో లక్నో కోర్టు ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే.. కర్ణాటకకు చెందిన సామాజిక కార్యకర్త, బీజేపీ నేత ఎస్. విగ్నేష్ శిశిర్ దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా ఈ ఆదేశాలు వెలువడ్డాయి. రాహుల్ గాంధీ గతంలో బ్రిటన్‌లో ఒక కంపెనీని స్థాపించారని, అందులో తనను తాను 'బ్రిటిష్ పౌరుడిగా' పేర్కొన్నారని పిటిషనర్ ఆధారాలను సమర్పించారు. రాహుల్ గాంధీ విదేశీ పౌరసత్వం కలిగి ఉంటే, ఆయన భారతీయ పౌరసత్వంతో పాటు ఎన్నికల్లో పోటీ చేసే అర్హతను కూడా కోల్పోయే అవకాశం ఉంది. అయితే.. పలు రాష్ట్రాల్లో ఎన్నికల ఉండగా.. ఈ సమయంలో వచ్చిన ఈ కోర్టు తీర్పు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ ఈ ఆరోపణలను ఖండిస్తోంది. రాహుల్ గాంధీ భారత పౌరుడేనని, ఈ కేసులు కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యలేనని హస్తం పార్టీ నేతలు వాదిస్తున్నారు. మరోవైపు, ఈ అంశంపై బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. దేశ అత్యున్నత పదవుల్లో ఉండేవారు పౌరసత్వం విషయంలో అబద్ధాలు ఆడకూడదని డిమాండ్ చేస్తోంది.

## భారీగా పడిపోయిన ఉల్లి ధరలు



న్యూస్ డెస్క్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): మహబూబ్ నగర్ లో ఉల్లి ధరలు భారీగా పడిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గతవారం క్వింటాల్ ఉల్లి కనిష్టంగా రూ.2000 పలికిన ధర, శుక్రవారం మరీగా పడిపోయి 1000 రూపాయలకు చేరుకుంది. మహబూబ్ నగర్ పట్టణంలో ఎక్కడ చూసినా ఉల్లి బస్తాలే దర్శనమిస్తున్నాయి. జాతీయ రహదారిపై రైతులు ఉల్లి బస్తాలను పేర్చి కొనుగోలుదారుల కోసం ఎదురుచూస్తున్నారు. ఇరాన్ పై యుద్ధ ప్రభావంతో గల్ఫ్ దేశాలకు ఎగుమతులు నిలిచిపోవడం, ఉల్లి దిగుబడి పెరగడం, కర్ణాటక రాష్ట్రం నుండి కూడా పంట పెద్ద ఎత్తున రావడంతో మార్కెట్లో ఉల్లి ధరలు రోజురోజుకూ పడిపోతున్నాయని, పెట్టుబడి మాట దేవుడెరుగు, రవాణా ఖర్చులు కూడా వచ్చేలా లేవని మక్తల్ మండలం జక్లైర్ గ్రామానికి చెందిన ఉల్లి రైతు రాజు తీవ్రంగా ఆవేదన చెందారు. కనీస మద్దత్తు ధర లేక నష్టపోతున్నామని, ప్రభుత్వం జోక్యం చేసుకుని తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# కొల్లూరు లో ఐక్యం గా సాగుతున్న ప్లాట్ ఓనర్స్

కొల్లూరు భూముల వ్యవహారం ఇప్పుడు ఒక కొత్త దశలోకి అడుగుపెట్టింది. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న వివాదాల మధ్య, చట్టబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు స్పష్టమైన దిశలో కదులుతున్నారు. ముఖ్యంగా మెసారా ఇన్‌ఫ్రాపై పెరుగుతున్న నమ్మకం, ఈ పరిణామానికి కేంద్రబిందువుగా మారింది.

వ్యక్తిగతంగా సమస్యలను ఎదుర్కొన్న యజమానులు ఇప్పుడు ఒకే వేదికపైకి చేరుతున్నారు. “సమిష్టిగా ముందుకు సాగితేనే న్యాయం సాధ్యం” అన్న భావనతో వారు ఐక్యంగా కదులుతున్నారు. ఈ ఐక్యతకు మెసారా ఇన్‌ఫ్రా వేదికగా నిలవడం, ఈ ఉద్యమానికి ప్రత్యేకతను తెచ్చింది.

పునాది వేసిన చట్టబద్ధత -- యాజమాన్యానికి బలమైన ఆధారం

1984లో అధికారికంగా ప్లాట్ల విభజన

చట్టపరమైన రిజిస్ట్రేషన్ల ద్వారా హక్కుల స్థిరీకరణ

వరుసగా జరిగిన చట్టబద్ధ లావాదేవీలు

కొల్లూరు ప్రాంతంలో 1984లో భూములు అధికారికంగా ప్లాట్లుగా విభజించబడ్డాయి. అప్పటి చట్టపరమైన విధానాల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యి, వేలాది మంది కొనుగోలు దారులు తమ పేర్లపై హక్కులను నమోదు చేసుకున్నారు. ఈ ప్రక్రియ పూర్తిగా చట్టబద్ధంగా జరిగినదని యజమానులు చెబుతున్నారు.

కాలక్రమేణా ఈ ప్లాట్లు పలుమార్లు చేతులు మారినా, ప్రతి సారి చట్టబద్ధ విధానాలను అనుసరించడం జరిగింది. అందువల్ల ప్రస్తుతం ఉన్న ప్లాట్ యజమానులకే అసలైన యాజమాన్య హక్కులు ఉన్నాయని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ చట్టబద్ధతే ఇప్పుడు వారి పోరాటానికి ప్రధాన బలం.

అభివృద్ధి తరంగం -- వివాదాలకు దారి తీసిన మార్పులు

2002లో అవుటర్ రింగ్ రోడ్ ప్రతిపాదన

భూముల విలువల వేగవంతమైన పెరుగుదల

వివాదాస్పద లావాదేవీల ఆరోపణలు

2002లో అవుటర్ రింగ్ రోడ్ ప్రతిపాదన వెలువడిన తరువాత కొల్లూరు ప్రాంతం అభివృద్ధి దిశగా వేగంగా మారింది. భూముల విలువలు పెరగడం, పెట్టుబడులు పెరగడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి.

అయితే ఈ అభివృద్ధి మధ్య కొన్ని వివాదాస్పద లావాదేవీలు చోటుచేసుకున్నాయని యజమానులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ప్లాట్లుగా ఉన్న భూములను ఎకరాలుగా చూపిస్తూ విక్రయాలు జరగడం వల్ల అసలు యజమానుల హక్కులు ప్రభావితమయ్యాయి. ఈ పరిణామాలు సమస్యను మరింత క్లిష్టంగా మార్చాయి.

న్యాయపరమైన మార్గం -- యజమానులకు ఊతం

రిజిస్ట్రేషన్ చట్టబద్ధతకు ప్రాధాన్యం

యజమానుల్లో పెరిగిన ధైర్యం

చట్టబద్ధ హక్కులపై స్పష్టత

కొల్లూరు భూముల అంశం న్యాయపరమైన దిశలోకి వెళ్లిన తరువాత పరిస్థితుల్లో మార్పు వచ్చింది. ముఖ్యంగా చట్టబద్ధ రిజిస్ట్రేషన్ లావాదేవీల ప్రాముఖ్యత మరోసారి ముందుకు వచ్చింది.

ఈ పరిణామాలు ప్లాట్ యజమానులకు న్యాయపరమైన బలం ఇచ్చాయి. తమ హక్కులు చట్టబద్ధమైనవేనన్న విశ్వాసంతో వారు మరింత సంఘటితంగా ముందుకు సాగుతున్నారు. న్యాయబద్ధతే సమస్య పరిష్కారానికి మార్గమని వారు భావిస్తున్నారు.

మెసారా ఇన్‌ఫ్రా -- విశ్వాసానికి కేంద్రంగా మారిన వేదిక

పారదర్శక విధానాలు

చట్టబద్ధ లావాదేవీలకు కట్టుబాటు

కష్టమర్లలో పెరుగుతున్న నమ్మకం

మెసారా ఇన్‌ఫ్రా సంస్థ చట్టబద్ధత, పారదర్శకతతో వ్యవహరిస్తున్న వేదికగా గుర్తింపు పొందింది. ప్రతి లావాదేవీ స్పష్టంగా ఉండేలా చూసే విధానం యజమానుల్లో విశ్వాసాన్ని పెంచింది.

ఈ కారణంగా ప్లాట్ యజమానులు మెసారా ఇన్‌ఫ్రా వైపు మొగ్గు చూపుతున్నారు. తమ సమస్యలకు సరైన పరిష్కారం చూపగల సంస్థ ఇదేనన్న భావన బలపడుతోంది. దీంతో యజమానులు పెద్ద సంఖ్యలో ఆ సంస్థతో కలిసి నడవాలని నిర్ణయిస్తున్నారు.

నాయకత్వ ప్రభావం -- ఐక్యతకు దారితీసిన శక్తి

విలువలకు కట్టుబడి ఉన్న నాయకత్వం

పారదర్శక నిర్ణయాలు

యజమానుల్లో విశ్వాసం పెంపు

మెసారా ఇన్‌ఫ్రా అధినేత మారెళ్ల పెంచల సుబ్బారెడ్డి నాయకత్వం ఈ పరిణామాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. విలువలకు కట్టుబడి, పారదర్శకంగా వ్యవహరించే వ్యక్తిగా ఆయనకు ఉన్న గుర్తింపు యజమానుల్లో నమ్మకాన్ని పెంచింది.

ఆయన మార్గదర్శకత్వంలో సమస్యకు చట్టబద్ధ పరిష్కారం లభిస్తుందని యజమానులు నమ్ముతున్నారు. ఈ విశ్వాసమే వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. నాయకత్వంపై ఉన్న నమ్మకం ఉద్యమాన్ని మరింత బలంగా ముందుకు నడిపిస్తోంది.

సమిష్టి కదలిక -- విజయానికి మార్గం

యజమానుల ఐక్యత

స్వచ్ఛంద సంఘీభావం

సమిష్టి పోరాటం

కొల్లూరు ప్లాట్ యజమానులు ఇప్పుడు ఒక ఐక్య శక్తిగా మారుతున్నారు. వ్యక్తిగతంగా పోరాడటానికి బదులుగా, సమిష్టిగా ముందుకు సాగితేనే విజయం సాధ్యమని వారు భావిస్తున్నారు.

మెసారా ఇన్‌ఫ్రాతో కలిసి నడవడం ద్వారానే తమ హక్కులను సాధించగలమన్న నమ్మకం వారిలో పెరిగింది. ఈ ఐక్యతే ఇప్పుడు కొల్లూరు అంశంలో కీలక మలుపు తీసుకువస్తోంది.

విశ్వాసంతో ముందుకు సాగుతున్న కొల్లూరు ప్లాట్ ఓనర్స్

కొల్లూరు భూముల వ్యవహారం ఇప్పుడు ఒక కీలక దశలో ఉంది. ప్లాట్ యజమానుల ఐక్యత, మెసారా ఇన్‌ఫ్రాపై పెరుగుతున్న విశ్వాసం ఈ సమస్యకు కొత్త దిశను చూపుతున్నాయి.

చట్టబద్ధత, నమ్మకం, సమిష్టి పోరాటం -- ఈ మూడు అంశాలు కలిసి పరిష్కారానికి దారి తీస్తున్నాయి. ఈ మార్గంలో ముందుకు సాగుతున్న కొల్లూరు ఉద్యమం త్వరలోనే స్పష్టమైన ఫలితాలను అందుకుంటుందనే ఆశలు వ్యక్తమవుతున్నాయి.

# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

- అంగరంగ వైభవంగా పెంచలకోన బ్రహ్మోత్సవాలు : మంత్రి ఆనం
- అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలి
- బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఫెస్టివల్ కమిటీని నియమించాం
- సభ్యులందరూ బాధ్యతగా భక్తులకు సేవ చేయాలి
- త్వరలోనే రాష్ట్ర పండుగగా పెంచలకోన బ్రహ్మోత్సవాలను ప్రకటిస్తాం
- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం

– మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



రాపూరు: పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు.శుక్రవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 27వ తేదీ నుంచి మే 3వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల కోసం అన్ని శాఖలు ముందుగానే సిద్ధంగా ఉండాలని మంత్రి ఆదేశించారు.ఈ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం ప్రశాంతంగా జరిగేలా క్యూలైన్లు, బారికేడింగ్, ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. స్త్రీ శక్తి పథకం వల్ల మహిళా భక్తుల సంఖ్య పెరిగే అవకాశమున్నందున ఆర్టీసీ అధికారులు అధిక సంఖ్యలో బస్సులు నడపాలని ఆదేశించారు. విద్యుత్, పోలీస్, ఫైర్, మెడికల్, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీ శాఖల అధికారులు భక్తుల అవసరాల మేరకు అన్ని సదుపాయాలు కల్పించాలని, అగ్నిమాపక వాహనాలు, 108 అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. భక్తులకు తాగునీరు, అన్నదానం సౌకర్యాలు కల్పించడంతో పాటు నిరంతర వైద్య సేవల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.హనుమంతుని సేవ, గరుడ సేవ, కళ్యాణ ఉత్సవం రోజుల్లో భక్తులకు ఉచితంగా లడ్డూ ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కాణిపాకం, శ్రీశైలం, శ్రీకాళహస్తి, మాలకొండ, కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాల తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 832 కోట్లు మంజూరు చేసినట్లు, టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ. 750 కోట్లతో ఐదువేలకుపైగా భజన మందిరాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఈనెల 16న రాష్ట్ర సచివాలయంలో సుమారు మూడు గంటలకు పైగా దేవాదాయ శాఖపై సీఎం సమీక్షించి ఆలయాల అభివృద్ధికి కీలకమైన ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు.పెంచలకోన శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి ఇటీవల రూ. 6.50 కోట్లు మంజూరు చేసినట్లు, బ్రహ్మోత్సవాల అనంతరం పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణంపై కూడా ఇంజనీరింగ్ అధికారులు, ఆగమ పండితులతో సంప్రదించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎన్నడూ లేని విధంగా బ్రహ్మోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు.వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. మంత్రి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయంతో పాటు లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని కూడా పునర్ నిర్మించాలని కోరుతూ మంత్రికి లేఖను అందించినట్లు చెప్పారు. సామాన్య భక్తులకు మంచి దర్శన భాగ్యం కల్పించాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు.తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రి, ఎమ్మెల్యేకు వేద పండితులు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.ఈ సమావేశంలో నెల్లూరు ఆర్డీవో అనూష, దేవాదాయ శాఖ ఆర్‌జేసి ఆజాద్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, ఫెస్టివల్ కమిటీ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి,పీర్ల సోమయ్య యాదవ్ వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన

నెల్లూరు జిల్లా రాపూరు (బి.యన్.యస్):-నెల్లూరు జిల్లా రాపూరు లో అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం శ్రీ వినాయక జూనియర్ కళాశాల నందు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అగ్ని మూలకముతో అగ్ని ఏర్పడు విధానము తెలుపుతూ విద్యార్థులకు ప్రత్యక్షంగా డెమో ద్వారా వివరించారు.అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఫైర్ ఎక్విప్‌మెంట్ వినియోగం వంటి అంశాలను కూడా ప్రదర్శించారు.అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో వెంటనే 101, 08621 - 226145,9963735094 నెంబర్లుకు కాల్ చేయాలని సూచిస్తూ కరపత్రములు పంపిణీ చేశారు. అనంతరం విద్యుత్తు ప్రమాదములు,రోడ్డు ప్రమాదములు,మొదలైనవి తెలుపుతూ వాటి సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలి అన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యాసంస్థల యొక్క టీచింగ్ స్టాఫ్,నాన్ టీచింగ్ స్టాఫ్ అందరికీ అగ్ని ప్రమాదాలపై వివరణ తెలుపుతూ వాటి నివారించు సమయంలో ఎలాంటి జాగ్రత్తలు మెలకువలు తీసుకోవాలో వారికున్న సందేహములను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ అధికారి వి . కుప్పయ్య , ఎల్ ఎఫ్ జి శ్రీనివాసులు , ఫైర్ కానిస్టేబుల్ హరి, సుబ్రహ్మణ్యం, శ్రీనాథ్, పెంచలయ్య, మరియు వినాయక కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఫిక్సింగ్ ఉచ్చులో ప్రపంచ క్రికెట్ : విచారణకు సిద్ధమైన ఐసీసీ

**స్పోర్ట్స్ న్యూస్, 17 ఏప్రిల్ (బిఎన్ఎస్): అంతర్జాతీయ క్రికెట్ మండలి అవినీతి నిరోధక విభాగం ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. 2026 టీ20 ప్రపంచకప్‌లో భాగంగా కెనడా, న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన లీగ్ మ్యాచ్‌పై మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు రావడంతో అధికారికంగా విచారణ ప్రారంభించింది. ఒక డాక్యుమెంటరీలో వెల్లడైన దిగ్భ్రాంతికర విషయాల ఆధారంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. కెనడాకు చెందిన ‘ది ఫిఫ్త్ ఎస్టేట్’ అనే ఇన్వెస్టిగేటివ్ ప్రోగ్రామ్ రూపొందించిన “కరప్షన్, క్రైమ్ అండ్ క్రికెట్” అనే డాక్యుమెంటరీ ఈ వివాదాన్ని వెలుగులోకి తెచ్చింది. ఇందులో కెనడా క్రికెట్ బోర్డులో అవినీతితో పాటు, అంతర్జాతీయ మ్యాచ్‌లలో జరిగిన అవకతవకలను ప్రస్తావించారు.**

**వరుసగా నో బాల్స్, వైడ్ బాల్స్..**

**టీ20 ప్రపంచకప్‌లో భాగంగా చెన్నై వేదికగా గత ఫిబ్రవరి 17న జరిగిన న్యూజిలాండ్ వర్సెస్ కెనడా మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. న్యూజిలాండ్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో, కెనడా కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా వేసిన 5వ ఓవర్‌పై ప్రధానంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి ఉన్న క్రీడాకారుడు వరుసగా నో బాల్స్ వేయడం, వైడ్ బాల్స్ వేయడంపై అనుమానం వ్యక్తమయింది. అప్పటికే న్యూజిలాండ్ రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉండగా, బజ్వా వేసిన ఓవర్‌లో అనూహ్యంగా పరుగులు రావడంపై విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. కెనడా మాజీ కోచ్ ఖుర్రం చోహాన్ మాట్లాడిన ఒక ఆడియో క్లిప్ లీక్ అయ్యింది. అందులో బోర్డు సభ్యులు కొంతమంది ఆటగాళ్లను ఎంపిక చేయాలని తనపై ఒత్తిడి తెచ్చారని, అలాగే మ్యాచ్‌లను ఫిక్స్ చేసే ప్రయత్నాలు జరిగాయని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. ప్రతిభ ఉన్న ఆటగాళ్లను కాదని, కొందరు బోర్డు సభ్యుల ప్రయోజనాల కోసం జట్టు ఎంపికలో మార్పులు చేసారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.**

**ఐసీసీ స్పందన..**

**ఈ ఆరోపణలను ఐసీసీ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోంది. ఏసీయూ ఇప్పటికే కెనడా క్రికెట్ బోర్డు నుంచి వివరాలను సేకరిస్తోంది. కేవలం ఈ ఒక్క మ్యాచ్ మాత్రమే కాకుండా, దేశీయ క్రికెట్‌లో జరుగుతున్న ఇతర అక్రమాలపై కూడా దృష్టి సారించినట్లు సమాచారం. ఈ విచారణలో గనుక ఆరోపణలు నిజమని తేలితే, సంబంధిత ఆటగాళ్లు, అధికారులపై జీవితకాల నిషేధం విధించే అవకాశం ఉంది. ప్రపంచకప్ లాంటి మెగా టోర్నీలో ఇలాంటి ఆరోపణలు రావడం క్రికెట్ అభిమానులను విస్మయానికి గురిచేస్తోంది.**

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా



సత్తెనపల్లి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు .ఈ సందర్భంగా గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందరి సమస్యలు పరిష్కరిస్తామని, హామీ ఇచ్చారు.

# ఏపీ రీసర్వే ప్రాజెక్టు విజయవంతం చేయాలి.....నందిగాం మండల సర్వే టీమ్

**పెద్ద బాణాపురం , తురకలకోట ,బోరుభద్ర గ్రామ రైతులతో మండల రెవెన్యూ అధికారులు సదస్సులు. మరో నాలుగు రోజులలో గ్రామాల్లోఅధికారులు విస్తృత సర్వేలు...**



బిఎన్ఎస్ న్యూస్ నందిగాం. ..ఏప్రిల్ 16: ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ సర్వే ప్రాజెక్టు. విజయవంతం చేయాలని మండల రెవెన్యూ అధికారులు రైతులను సదస్సులో కోరారు. ఈరోజు ఉదయం 11 గంటలకు శ్రీకాకుళం జిల్లా నందిగామ మండలం పెద్దబాణా పురం , తురకాలకోట ,బోరుభద్ర గ్రామంలో మండల రెవిన్యూ అధికారులు పర్యటించి రైతులతో గ్రామసభ ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న రెవిన్యూ సమస్యలను సర్వే అధికారులుకు చెప్పి సరి చేసుకోవాలని రైతులకు సూచించారు. గ్రామ కంతాలు, చెరువులు, పోరంబోకు లు ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయన్నారు. రైతులు వారి వద్ద ఉన్న భూహక్కు కలిగిన పత్రాలు, 1బి , పాస పుస్తకాలు తో పొలం వద్దకు వెళ్లి సర్వే అధికారులకు చూపించాలని తెలిపారు. ఈ సదస్సులో మండల సర్వేయర్ జి.హనుమంతురావు గ్రామ సర్వేయర్, వీఆర్వో మధు లతోపాటు వీఆర్ఏ చంటి రైతులు కొండాల అప్పారావు, నరసయ్య, చంద్రశేఖర్, శ్యాం, చిరంజీవి రావు, పైల నారాయణరావు జగన్నాధరావు, హెచ్.కె దొర కే . బాబూరావు లు వైసిపి ,కూటం నాయకులు పాలొగొన్నారు.

# ముత్యాలమ్మ ఆశీస్సులతో ఎం.వి.వి. ప్రసాద్‌కు కొత్త రాజకీయ శుభారంభం.

**టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా జాతర వేదికగా ఘన సత్కారం.**



చింతపల్లి:-ఏప్రిల్ 16 :చింతపల్లి ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన సత్కారం నిర్వహించారు. కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ముత్యాలమ్మ అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పసుపులేటి వినాయకరావు, ఉపాధ్యక్షుడు పోతురాజు బాలయ్య మాట్లాడుతూ ప్రజాసేవలో అంకితభావంతో పనిచేస్తున్న ప్రసాద్‌కు పార్టీ రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించడం హర్షణీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పెద్దిరెడ్ల బేతాళుడు, సుర్ల వీరేంద్ర కుమార్, ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ పసుపులేటి లక్షణ్, టీడీపీ నాయకులు బేరా సత్యనారాయణ, రీమల ఆనందరావు, గంజారి రమణ, సోమేశ్, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# జన గణన దేశ భవిష్యత్తుకు పునాది...




మండపేట( బీఎన్ఎస్ ) ఏప్రిల్: 17.జన గణన దేశ భవిష్యత్తుకు పునాదని, ప్రభుత్వ పథకాల రూపకల్పనకు, అభివృద్ధి ప్రణాళికలకు ఎంతో కీలకమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట మండలం, మారేడుబాక గ్రామంలో జనగణనను ఎమ్మెల్యే వేగుళ్ళ శుక్రవారం ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు తొలి విడతగా ఇళ్ల జాబితా, వసతుల స్వీయ గణన జరుగుతుందని తెలిపారు. మే 1 నుండి 30 వరకు రెండో విడతలో ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయి గణన జరుగుతుందని అన్నారు. జనగణనలో మండపేట నియోజకవర్గ ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెండో విడతలో జన గణన ఎన్యుమరేటర్లు మీ ఇంటికి వచ్చినప్పుడు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం పకడ్బందీగా రెండు విడతలగా గణన నిర్వహిస్తుందని, ప్రజలు అపోహలకు తావు లేకుండా జనగణనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మనందరం ఇచ్చే సమాచారం వల్లే రేపు రోడ్లు, స్కూళ్లు, హాస్పిటల్స్, సంక్షేమ పథకాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు మన చెంతక చేరుతాయని ఎమ్మెల్యే అన్నారు. పౌరులందరూ జనగణనలో పాల్గొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

# శ్మశాన భూమి దుర్వినియోగం పై హైకోర్టు సీరియస్.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలు



కృష్ణా జిల్లా మొవ్వ గ్రామ పంచాయతీ పరిధిలోని రెవిన్యూ సర్వే నం 245/1,2,4 పూర విస్తీర్ణం అంత్యక్రియలకు మాత్రమే ఉపయోగించాలని నిర్దేశింపబడి ఉంది.

స్మశాన భూమి గా నమోదు కాబడిన భూమిలో అదే విధమైన కార్యక్రమాలకే వినియోగించబడాలే తప్ప ఏ ఇతర కార్యక్రమాలకు ఈ సర్వే నంబర్ లలో భూమిని వినియోగించరాదని బెంచ్ అభిప్రాయపడింది.

భూ కబ్జాకు అనర్హం కాదేది అంటూ స్మశానానికి కేటాయించిన భూమిలో కూడా అక్రమ నిర్మాణాలు చేపడుతూ ఉండటంపై ఏపీ హైకోర్టు ధర్మాసనం సీరియస్ అయింది.ఏపీ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ కుమార్ ఠాకూరు ధర్మాసనం అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

మొవ్వ గ్రామ పరిధిలో ని సర్వే నం 245 భూమి రెవిన్యూ రికార్డ్ లలో భూమిని హిందూ, ముస్లిం,క్రిస్టియన్ ల తో కలిపి దాదాపు 14కులాల కు చెందిన వారు అంత్యక్రియ సంస్కారాలకు వినియోగించుకుంటున్నారు. స్థానిక ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా , స్మశాన భూమిని దుర్వినియోగం చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా హాస్టల్స్ ను నిర్మించడం జరిగింది. ప్రభుత్వ భూములు ఎకరాలు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్నప్పటికీ, వాటిని సద్వినియోగం చేసుకోకుండా కాక ఇందిరమ్మ స్థలాల పేరుతో స్మశాన భూమిలో ప్లాట్ లు కేటాయించడం జరిగింది.స్మశాన స్థలం లో ప్లాట్ ల కేటాయింపు పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ స్థానికులు ఏపీ హై కోర్టు ను ఆశ్రయించడం తో విచారణ జరిపిన న్యాయ స్థానం ప్లాట్ ల కేటాయింపు ను వ్యతిరేకిస్తూ స్టేటస్ కో ఉత్తర్వులు మంజూరు చేసింది.

ప్లాట్ ల కేటాయింపు నిర్ణయాన్ని విరమించుకున్న ప్రభుత్వం మరల రూ 3కోట్ల వ్యయం తో ఇదే స్మశాన స్థలం లో వసతి గృహ నిర్మాణం చేపట్టడం తో స్థానికులు నిర్మాణం పట్ల అభ్యంతరం వ్యక్తం చేయడంతో విచారణ జరిపిన న్యాయస్థానం స్మశాన భూమిలో ఏవిధమైన ఆక్రమణలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకో వాలని కేసును 6వరాలకు వాయిదా వేయడం జరిగింది.ఈ కేసు లో పిటీషనర్ ల తరుపున ఏలూరు శేష సాయి మహేష్ స్మశాన వాటిక అక్రమణ లకు సంబందించి కోర్టు కు వివరించడం జరిగింది.పిటీషనర్ తరుపు న్యాయ వాది ఏలూరు శేష సాయి మహేష్ వాదన తో ఏకీభవించిన బెంచ్ తరుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ ఆ యొక్క సర్వే నంబర్ ల లోని స్మశాన భూమిలో


ఏ విధమైన ఇతర కార్యక్రమాలు నిర్వహించకూడదని ఆదేశాలు జారీ చేస్తూ కేసు ను జూన్ 17కు వాయిదా వేసింది

# పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**50మందికి రూ.48,10,441లు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం**

**కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు 1,318 మందికి రూ.10.89 కోట్లు సీఎంఆర్ఎఫ్ సహాయం**



అవనిగడ్డ: పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు యాభై మందికి రూ.48,10,441లు విలువైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు 1,318 మందికి రూ.10.89 కోట్లు సీఎంఆర్ఎఫ్ సహాయం అందించినట్లు ఎమ్మెల్యే వివరించారు. నిరుపేదలు తమ వైద్య అవసరాల కోసం ప్రభుత్వ సహాయం కోరుతూ సమర్పించే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్ఓసీలు, రీ-ఎంబర్సుమెంట్ సహాయం అందిస్తోందని తెలిపారు.

# చేనేతలకు ఉచిత విద్యుత్ పథకానికి సమయం పెంచాలి




కడపజిల్లా(బిఎన్ఎస్)ఏప్రిల్ 17:రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా చేనేతలకు ఉచిత విద్యుత్ హామీని అమలుచేస్తూ ఉచిత విద్యుత్ కు అప్లికేషన్ పెట్టుకోవాలని జిల్లా చేనేత జౌళి శాఖ అధికారులు ఈనెల 15 చివరి తేదీ ప్రకటించారు.కానీ ఇంకా అప్లికేషన్ పెట్టుకోవాల్సిన వారు చాలా మంది ఉన్నారని కావున ఉచిత విద్యుత్ పథకానికి సమయం పెంచాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘంగా డిమాండ్ చేస్తున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డక్కా.ఓబులేష్,వీరణాల. శివ నారాయణ తెలిపారు.శుక్రవారం నాడు జమ్మలమడుగు లో స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నందు విలేఖరుల సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం చేనేతల చేతి మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టిందని దీనిని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘంగా స్వాగతిస్తున్నామని,అయితే ఈ పథకానికి నిరంతర ప్రక్రియ లాగా కాకుండా ఏప్రిల్ 15 వరకు మాత్రమే జిల్లా చేనేత జౌళి శాఖ అధికారులు సమయం పెట్టడం దారుణం అన్నారు.జిల్లాలో వేల సంఖ్య లో మరమగ్గాలు ఉన్నాయని అంతే కాకుండా చేనేతల గ్రామాలలో అధికారులు కనీస అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,ప్రచారాలు చేయాలని,ఇవేవి చేపట్టకుండా కొద్ది సమయంలో ఈ పథకం సద్వినియోగం చేసుకోవాలంటే ఎలా అని ప్రశ్నించారు.జిల్లా చేనేత జౌళి శాఖ అధికారుల నిర్లక్ష్యానికి చాలామంది అప్లికేషన్లు పెట్టుకోలేక పోయారు అన్నారు.ఇది నిరంతర ప్రక్రియ లాగాకొనసాగించాలని అన్నారు.అలాగే ప్రభుత్వం ప్రతి చేనేత కార్మకుడికి 25000 ఇస్తామని హామీ ఇచ్చారని అది ఇప్పటికీ అమలు కాలేదు అన్నారు.కావున ఉచిత విద్యుత్ పథకానికి సమయం పెంచాలని,25000 రూపాలు హామీ అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్ట్ పేరిట 42 లక్షల మోసం..

# కంబోడియా నెట్‌వర్క్ కీలక నిందితుడు అరెస్ట్




గచ్చిబౌలి సైబరాబాద్: (బిఎన్ఎస్ మీడియా): డిజిటల్ అరెస్ట్ పేరిట వృద్ధుడిని బెదిరించి భారీగా డబ్బు దోచుకున్న కేసులో కీలక నిందితుడిని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సైబర్ క్రైమ్ డీసీపీ సాయి మనోహర్ మీడియాకు వివరాలు వెల్లడించారు.

బాలానగర్‌కు చెందిన సదానందం అనే వృద్ధుడిని లక్ష్యంగా చేసుకున్న నిందితుడు గజర్ల అవినాష్, ఫిబ్రవరిలో ఫోన్ కాల్ చేసి అతని మొబైల్ నెంబర్‌పై 17 కేసులు ఉన్నాయని భయపెట్టాడు. సీనియర్ సిటిజన్ కావడంతో ఇంట్లోనే విచారణ జరుపుతామని చెప్పి వీడియో కాల్ ద్వారా నకిలీ విచారణ నిర్వహించాడు. మరో వ్యక్తిని కూడా వీడియో కాల్‌లో చూపించి, అతని నెంబర్ వివాదాల్లో చిక్కుకుందని నమ్మబలికాడు.

ఈ విధంగా మోసగించి 15 రోజుల పాటు 'డిజిటల్ అరెస్ట్' పేరిట బెదిరింపులకు గురిచేసి, మొత్తం రూ.42 లక్షలను నాలుగు మ్యూల్ అకౌంట్లకు బదిలీ చేయించుకున్నాడు.

దర్యాప్తులో భాగంగా వైజాగ్, ముంబై ప్రాంతాల్లో విచారణ జరిపిన పోలీసులు, ఈ కేసులో ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చేశారు. వారి విచారణలో అవినాష్ పాత్ర బయటపడింది. డేటా ఎంట్రీ ఉద్యోగం పేరుతో కంబోడియాకు వెళ్లిన అవినాష్, అక్కడి నుంచి భారతీయులను లక్ష్యంగా చేసుకున్న సైబర్ మోసాల నెట్‌వర్క్‌లో చేరి నేరాలకు పాల్పడుతున్నట్టు గుర్తించారు.

మార్చిలో భారత్‌కు తిరిగి వచ్చిన అవినాష్‌ను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి కమిషన్ రూపంలో పొందిన రూ.12 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై మరికొన్ని కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

డిజిటల్ అరెస్ట్ అనే వ్యవహారం అసలు ఉండదని, ఇలాంటి మోసాలకు ప్రజలు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని డీసీపీ సాయి మనోహర్ సూచించారు.

# పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి




## రాజేంద్రనగర్ తహసీల్దార్‌కు ఉద్యోగుల జేఏసీ వినతి

బిఎన్ఎస్, రాజేంద్రనగర్:తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని మరియు వారి న్యాయబద్ధమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ ఏొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు, రాజేంద్రనగర్ తహసీల్దార్ బి. రాములుకి మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు వినతిపత్రాన్ని సమర్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ, పీఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, హెల్త్ కార్డుల జారీ వంటి కీలకమైన అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్ డీఏలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాజేంద్రనగర్ శాఖ అధ్యక్షులు మదగని బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణ, కోశాధికారి అనిల్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్, తపస్ సభ్యులు షాలిని పాల్గొన్నారు. అలాగే PVNRTUV రాజేంద్రనగర్ అధ్యక్షులు టి. శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి MD ఖాదర్, ఉపాధ్యక్షులు N. నాగేందర్ మరియు వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ నిరసనను వ్యక్తం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని మరియు 61 ఏళ్లు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

## ఉద్యోగుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### యాదగిరిగుట్ట తహసీల్దార్‌కు వినతి

బిఎన్ఎస్:తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని మరియు వారి న్యాయబద్ధమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యాదగిరిగుట్ట తహసీల్దార్ కి తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించి, జూన్ 2వ తేదీ నాటికి నూతన పీఆర్సీని ప్రకటించాలని కోరారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రస్తుత సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే చెల్లించి ఉద్యోగులకు ఆర్థిక భరోసా కల్పించాలని ఈ సందర్భంగా నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సైదారావు, యాదగిరి, రాజు, దయాకర్ రెడ్డి, రామ్మూర్తి తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని వారు డిమాండ్ చేశారు.

## యాదాద్రిలో ఎస్పీఎఫ్ సిబ్బంది సమయస్ఫూర్తి

### భక్తురాలికి చేరిన బంగారు ఆభరణాలు




బిఎన్ఎస్,యాదగిరిగుట్ట: యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చిన నారాయణపేట జిల్లాకు చెందిన కావలి మంగమ్మ కొండపై బస్టాండ్ వద్ద తన బంగారు ఆభరణాలు పోగొట్టుకున్నారు. బాధితురాలి ఫిర్యాదుతో వెంటనే స్పందించిన ఎస్పీఎఫ్ సిబ్బంది, సీసీ కెమెరాల సాయంతో నగలు దొరికిన వ్యక్తులను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు.డిప్యూటీ ఈవో నవీన్, సి.ఎస్.ఓ కె. శేషగిరి రావు, ఎస్ఐ సి.హెచ్. రవి మరియు ఇతర సిబ్బంది సమక్షంలో నగలను బాధితురాలికి అందజేశారు. అతి తక్కువ సమయంలో స్పందించి నగలను అప్పగించిన అధికారుల పనితీరుపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు

## ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, పీఆర్సీని వెంటనే విడుదల చేయాలి

### కలెక్టరేట్ ఎదుట టీజీఈ జేఏసీ ధర్నా



బిఎన్ఎస్,యాదాద్రి భువనగిరి: తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (TGEJAC) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజీఓ (TGO) రాష్ట్ర సహాధ్యక్షులు, జిల్లా జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 2023 నుండి రావాల్సిన రెండవ పీఆర్సీని (PRC) వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన పెన్షన్ బెనిఫిట్స్ అందక ఇప్పటికే సుమారు 80 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించడం అత్యంత ఆవేదనకరమని ఆయన పేర్కొన్నారు. సర్వీసులో ఉన్న ఉద్యోగులకు సంబంధించి సుమారు 13 వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను, అలాగే పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను (DA) తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. జేఏసీ సెక్రటరీ జనరల్ మరియు జిల్లా టీఎన్జీఓ (TNGO) అధ్యక్షులు భగత్ మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు నగదు రహిత హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, సీపీఎస్ (CPS) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (OPS) పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ డిప్యూటీ సెక్రటరీ జనరల్ అమరేందర్ రెడ్డి (PRTU), కో-చైర్మన్లు యాదయ్య (UTF), జగన్మోహన్ ప్రసాద్ (TGO), కార్యదర్శి శ్రీనివాస్, టీఎన్జీఓ కోశాధికారి శ్రీకాంత్, ట్రెసా అధ్యక్షులు కృష్ణ, డిటిఎఫ్ నాయకులు లక్ష్మీనర్సింహారెడ్డి, వెటర్నరీ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాస్, హాస్టల్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షురాలు శైలజ, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు శశికాంత్ మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలను వంచించిన బీజేపీ

### కల్వకుంట్ల కవిత ధ్వజం



బిఎన్ఎస్:హైదరాబాద్ చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లుపై బీజేపీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే మహిళలను ఆ పార్టీ వంచిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్లమెంటులో మహిళా బిల్లును డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లుతో ముడిపెట్టడం ద్వారా బీజేపీ తన కుట్రపూరిత వైఖరిని బయటపెట్టుకుందని ఆమె విమర్శించారు. ప్రతిపక్షాలు అడ్డుకుంటాయని తెలిసి కూడా కావాలనే ఈ రెండు బిల్లులను కలిపి తీసుకురావడం వల్ల లోక్‌సభలో బిల్లు వీగిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆమె ఆరోపించారు. కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవ సమయంలోనే బిల్లును పాస్ చేసి, దానిని సెన్సెస్ (జనగణన)కు లింక్ చేయడం మహిళా లోకాన్ని మోసం చేయడమేనని కవిత ధ్వజమెత్తారు. ప్రస్తుతం 2011 సెన్సెస్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం మరో పెద్ద వంచన అని ఆమె పేర్కొన్నారు. రాబోయే 2027 జనగణనలో ఓబీసీలను ప్రత్యేకంగా లెక్కించి, ఆ లెక్కల ప్రాతిపదికన మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఆడబిడ్డలు బీజేపీ చేస్తున్న ఈ మోసాన్ని గమనించాలని కవిత పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో ఒక మహిళా నాయకత్వం సాగిస్తున్న పోరాటాన్ని గుర్తు చేస్తూ, బీజేపీని ఓడించి మహిళా శక్తిని గెలిపించేలా బెంగాల్‌లో ఉన్న స్నేహితులకు, బంధువులకు సందేశం పంపాలని ఆమె కోరారు. మహిళా రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆమె స్పష్టం చేశారు.

## తెలంగాణ అస్థిత్వాన్ని అవమానిస్తే సహించం

### తేజస్వి సూర్య వ్యాఖ్యలపై కంటోన్మెంట్ కాంగ్రెస్ నేత వినోద్ కుమార్ ధ్వజం



బిఎన్ఎస్, సికింద్రాబాద్:పార్లమెంట్ వేదికగా తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన అనుచిత వ్యాఖ్యలను కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు(న్యాయవాది) వినోద్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వందలాది మంది అమరవీరుల త్యాగఫలంతో సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని, ఆనాటి విభజన ప్రక్రియను కించపరిచేలా మాట్లాడటం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీకి ఉన్న వ్యతిరేకత తేజస్వి సూర్య మాటల్లో స్పష్టంగా కనిపిస్తోందని, తెలంగాణ ప్రాంతంపై బీజేపీ నేతలు పదేపదే విషం చిమ్మడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ఇదే సమయంలో రాష్ట్రానికి చెందిన బీజేపీ అగ్ర నేతలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ వంటి వారు ఈ వ్యాఖ్యలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన నిలదీశారు. తెలంగాణ ప్రయోజనాల కంటే తమకు పార్టీ పదవులే ముఖ్యమన్నట్లుగా వ్యవహరిస్తున్న వీరు ఈ అవమానంపై రాష్ట్ర ప్రజలకు వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అస్థిత్వాన్ని కించపరిచే ఏ శక్తినైనా కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, తక్షణమే తేజస్వి సూర్య తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని వినోద్ కుమార్ హెచ్చరించారు.

## అమరజీవి దండి భాస్కర్ వర్ధంతి సందర్బంగా ఘన నివాళ్ళు అర్పించిన భూక్యా సురేష్ నాయక్.




ఖమ్మం/ ఏదులాపురం,17 ఏప్రిల్ (బిఎన్ఎస్): శుక్రవారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ. విద్యార్థి దశ నుండి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలకి ముందుండి ప్రజల కోసం శ్రమించిన విప్లవ నాయకులు గొప్ప ఆదర్శ మూర్తి, ఎందరికో రాజకీయం గా మార్గదర్శి, ప్రముఖ జర్నలిస్ట్ సి.పి.ఐ పార్టీ ముఖ్య నాయకులు అయినటువంటి కామ్రేడ్ దండి భాస్కర్ 10 వ వర్ధంది సందర్బంగా, వారి స్మారక స్థూపం వద్ద కొబ్బరికాయ కొట్టి పూలు వేసి ఘన నివాళ్ళు అర్పించిన, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్బంగా వారితో పాటు మేళ్లచెరువు సురేష్, భద్రాచారీ పాల్గొన్నారు.

## ప్రీమియా అకాడమీకి మరోసారి 100% ఫలితాలు



బిఎన్ఎస్, హైదరాబాద్, ఏప్రిల్ 17: నగరంలోని ప్రముఖ విద్యాసంస్థ ప్రీమియా అకాడమీ సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో వరుసగా మూడో సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. ఈసారి పరీక్షలకు హాజరైన 36 మంది విద్యార్థులందరూ ఉత్తీర్ణులై, సగటు 82 శాతం మార్కులు నమోదు చేశారు. ఈ ఫలితాల్లో షేక్ రిధా 97.4 శాతం మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, ఎం. అనిరుధ్ (95%), హిమాంశు గోయల్ (94%) తదుపరి స్థానాల్లో నిలిచారు. మొత్తం 7 మంది విద్యార్థులు 90 శాతం పైగా, 14 మంది 80 శాతం పైగా మార్కులు సాధించడం సంస్థ విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తోంది. విషయాల వారీగా కూడా విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. కృత్రిమ మేధస్సు విషయంలో 100/100 మార్కులు సాధించగా, ఇంగ్లీష్, సైన్స్, హిందీ, సామాజిక శాస్త్రం, గణితంలో కూడా అత్యుత్తమ ఫలితాలు నమోదయ్యాయి. ఈ విజయాన్ని పురస్కరించుకుని, 11వ తరగతిలో MPC, BiPC కోర్సుల్లో ప్రవేశం కోరుకునే విద్యార్థుల కోసం ఏప్రిల్ 25న స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల యాజమాన్యం ప్రకటించింది.ఈ సందర్భంగా వ్యవస్థాపకురాలు సింధూరి రెడ్డి, ప్రిన్సిపాల్ తృప్తి రావు, ప్రధానోపాధ్యాయురాలు సునీత సరిపల్లి విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నాణ్యమైన విద్య అందించడంలో ప్రీమియా అకాడమీ కట్టుబడి ఉందని తెలిపారు.

## యాదగిరిగుట్టలో వైభవంగా ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



బిఎన్ఎస్, యాదగిరిగుట్ట: ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవోత్సవం వైభవంగా జరిగింది. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ అర్చకులు ఈ వేడుకను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని విశేషంగా అలంకరించి, ఆలయ ప్రాకారంలో ఊరేగించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అమ్మవారికి మంగళహారతులతో నీరాజనాలు అర్పించి భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయములోని అద్దాల మండపంలో అమ్మవారిని అధిష్టింపజేసి కన్నుల పండువగా ఊంజల్ సేవను నిర్వహించారు. ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## తేజస్వీ సూర్యకు పిండ ప్రదానం

### వెంటనే క్షమాపణలు చెప్పాలని జాగృతి నేతల డిమాండ్




బిఎన్ఎస్,హైదరాబాద్ : తెలంగాణ ఏర్పాటుపై విషం కక్కిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలని తెలంగాణ జాగృతి స్టేట్ సెక్రటరీ కందుల మధు, టీజేఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గుమ్మడి క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. తేజస్వీ కామెంట్లకు నిరసనగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ముందు తేజస్వీకి పిండ ప్రదానం చేశారు. ఎంతో మంది అమరుల ప్రాణ త్యాగాలపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే భౌతిక దాడులు చేసేందుకు కూడా వెనుకడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో జాగృతి నేతలు సాయి నేత, మంతెన మధు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన పులుమామిడి రజక సంఘం అధ్యక్షులు యాదగిరి

### 25న నూతన పార్టీ ఆవిర్భావానికి సర్వం సిద్ధం!



బిఎన్ఎస్, హైదరాబాద్: వికారాబాద్ జిల్లా, నవాబుపేట్ మండలం పరిధిలోని పులుమామిడి గ్రామ రజక సంఘం అధ్యక్షులు సిహెచ్. యాదగిరి ఈరోజు హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం అనంతరం యాదగిరి మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో సమూల మార్పులు కోరుకుంటూ ఈ నెల 25వ తేదీన ఏర్పాటు చేయబోయే నూతన రాజకీయ పార్టీ గురించి కవిత కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని, ముఖ్యంగా అణగారిన వర్గాలు, రజక వృత్తిదారులు మరియు బహుజనుల హక్కుల కోసం ఈ పార్టీ ఒక వేదికగా నిలవాలని ఆమె సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడమే ధ్యేయంగా, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసేందుకు కార్యకర్తలంతా సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. 25వ తేదీన జరగబోయే పార్టీ ఆవిర్భావ వేడుకను చారిత్రాత్మక విజయవంతం చేయాలని, రాష్ట్ర నలుమూలల నుండి కార్యకర్తలు, రజక సంఘాల నాయకులు భారీ ఎత్తున తరలిరావాలని యాదగిరి ఈ సందర్భంగా కోరారు. రాబోయే రోజుల్లో ప్రజా గొంతుకను వినిపించడంలో ఈ నూతన పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.




# రామ లక్ష్మణులపై

## ప్రకాశ్ రాజ్ వివాదాస్పద వ్యాఖ్యలు



విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. సినిమాల్లో ఎక్కువగా విలన్ పాత్రల్లో కనిపించే ప్రకాష్ రాజ్, నిజ జీవితంలో మాత్రం ఆయన వ్యవహారం మరోలాగా ఉంటుంది. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటూ, భారతీయ జనతా పార్టీని ప్రశ్నిస్తూ ఉంటారు. కమ్యూనిస్టు వాదంతో ముందుకు నడుస్తూ ఉంటారు ప్రకాష్ రాజ్.

నిత్యం బీజేపీపై విమర్శలు చేసే ప్రకాష్ రాజ్, తాజాగా రామ లక్ష్మణులపై హాట్ కామెంట్స్ చేశారు. రాముడు, లక్ష్మణుడు ఉత్తరభారతం నుంచి వచ్చిన వలస కూలీలు అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రామ లక్ష్మణులు దక్షిణాదిలో ఓ పొలంలోకి ప్రవేశించి పండ్లను దొంగిలించి తిన్నారని షాకింగ్ విషయాలను పంచుకున్నారు.

అయితే ఆ పొలం యజమాని గిరిజనుడు అయిన రావణుడు అంటూ వ్యాఖ్యానించారు. పండ్ల దొంగతనంపై ప్రశ్నించడంతో వివాదం పెద్దది అయిందంటూ సంచలన ఆరోపణలు చేశారు. జీఎస్టీ తో కలిపి 2000 డాలర్లు కట్టాలని శూర్పణఖ చెప్పింది అంటూ ఓ ప్రైవేట్ ఈవెంట్ లో వ్యాఖ్యానించారు ప్రకాష్ రాజ్. అయితే రామ లక్ష్మణులను వలస కూలీలు అంటూ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. వెంటనే ప్రకాష్ రాజ్ క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

# పవన్ ఆఫర్‌ను రిజెక్ట్ చేసిన దిల్ రాజు



ప్రముఖ నిర్మాత దిల్ రాజు, పవన్ కళ్యాణ్ తో సినిమా చేయడానికి అనేక సంవత్సరాలు ప్రయత్నించారు. అందులో భాగంగా నిర్మాతగా మారిన చాలా సంవత్సరాల తర్వాత ఆయన 'వకీల్ సాబ్' చిత్రాన్ని నిర్మించారు. అయితే ఈయన కెరీర్ ప్రారంభంలోనే పవన్ కళ్యాణ్ హీరోగా ఓ సినిమా చేసే అవకాశాన్ని అందుకున్నారు. కానీ కొన్ని కారణాలతో ఆ సినిమా నుండి ఆయన తప్పుకున్నారు. ఇంతకీ ఆ సినిమా ఏది? ఎందుకు తప్పుకున్నారు? అనే వివరాలను తెలుసుకుందాం.

చాలా సంవత్సరాల క్రితం పవన్ కళ్యాణ్ 'సత్యాగ్రహి' అనే సినిమా చేయాలని అనుకున్నారు. ఈ సినిమా కోసం ఆయనే స్వయంగా కథ రాసుకొని దర్శకత్వం కూడా వహించాలని భావించారు. ఈ సినిమా ప్రారంభ దశలో ఉన్న సమయంలో అప్పటికే నిర్మాతగా కెరీర్ ప్రారంభించిన దిల్ రాజు ఈ చిత్రానికి నిర్మాతగా ఫిక్స్ అయ్యారు. కానీ ఆ తర్వాత పవన్ కళ్యాణ్ స్టార్‌డమ్‌ను తట్టుకోవడం కష్టం అవుతుందని, అలాగే సినిమా భారీ బడ్జెట్‌తో రూపొందే అవకాశం ఉందనే ఉద్దేశంతో దిల్ రాజు ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నట్లు తెలుస్తోంది. దాంతో ఏ ఎం రత్నం ఈ సినిమా నిర్మాణ బాధ్యతలను తీసుకున్నారు.

ఆ తర్వాత కొంతకాలానికి ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చింది. లాంచింగ్ కార్యక్రమం కూడా జరిగింది. ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నట్లు, అలాగే తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అనంతరం ఈ సినిమా షూటింగ్ కూడా ప్రారంభమైంది. అయితే బడ్జెట్ భారీగా పెరుగుతుండటం, నిర్మాత రిస్క్‌లోకి వెళ్లే అవకాశం ఉందనే కారణాలతో ఈ చిత్రాన్ని చివరికి ఆపివేశారు. ఇలా మొదటగా దిల్ రాజు నిర్మాతగా అనుకున్న ఈ ప్రాజెక్ట్‌లోకి తర్వాత ఏ ఎం రత్నం ఎంట్రీ ఇచ్చినా, ఆయనతో కూడా ఈ సినిమా పూర్తి కాలేకపోయింది.

# 'జైలర్ 2' రెండు సీన్లు లీక్



గత కొన్ని నెలల నుంచి సినిమాలు రిలీజ్‌కి ముందే లీక్స్ అవుతున్నాయి. మొన్న జననాయక్ మూవీ విడుదలకు ముందే లీకైన ఘటన మరవక ముందుగానే మరో అంశం వెలుగులోకి వచ్చింది. జైలర్ 2కి సంబంధించి రెండు సీన్లు లీక్ అయ్యాయి. రజనీకాంత్ 'జైలర్-2' సీన్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మూవీ లీకేజీతో చిత్ర యూనిట్ షాక్ అయ్యింది. క్లిప్స్‌ను షేర్ చేయవద్దని జైలర్-2 నిర్మాతలు కోరుతున్నారు. కళానిధి మారన్ భారీ బడ్జెట్‌తో జైలర్-2 నిర్మిస్తున్నారు. లీకైన వీడియోల ప్రచారంపై నిర్మాణ సంస్థ సీరియస్ అయ్యింది. పైరసీ నిరోధక టీమ్ నిరంతర పర్యవేక్షణ చేస్తోంది. వీడియోలు షేర్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక దిలీప్ కుమార్ జైలర్ సీక్వెల్‌ను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ?లీకేజీ అంశంపై మేకర్స్ అధికారిక ప్రకటన విడుదల చేశారు.

ఇదిలా ఉండగా.. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రూపొందిన 'జైలర్' ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకుపైగా వసూళ్లు కొల్లగొట్టి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ కలయికలోనే ఇప్పుడు 'జైలర్ 2' రూపొందించారు. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న భారీ బడ్జెట్ మల్టీస్టారర్ చిత్రం జైలర్ 2. నెల్సన్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. ఈ సినిమాలో మలయాల స్టార్ మోహన్ లాల్ సైతం నటిస్తున్నారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ పాత్ర అలరించనుంది. కూలీ కాస్త నిరాశపరచడంతో జైలర్ 2తో సాలిడ్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమాలోని సీన్స్ లీక్ అవ్వడం గందరగోళాన్ని సృష్టిస్తోంది.

# నటసింహంతో డింపుల్ సెల్ఫీ

నటసింహం నందమూరి బాలకృష్ణ, యువ నటి డింపుల్ హయాతి కలిసి చేసిన సందడి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గుంటూరులో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమం కోసం వీరిద్దరూ కలిసి ప్రయాణించడమే కాకుండా, అక్కడ దిగిన ఫొటోలు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గుంటూరులోని లక్ష్మీపురంలో ఒక ప్రముఖ జ్యువెలరీ షోరూమ్ ప్రారంభోత్సవానికి బాలకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయనతో పాటు డింపుల్ హయాతి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిద్దరూ హైదరాబాద్ నుంచి గుంటూరుకు ఒకే ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రయాణించారు. ఈ ప్రయాణ సమయంలో డింపుల్ హయాతి తన ఫోన్‌లో సెల్ఫీ తీయగా.. పక్కనే ఉన్న బాలయ్య చిన్న పిల్లాడిలా రకరకాల క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ అల్లరి చేశారు. సాధారణంగా గంభీరంగా కనిపించే బాలయ్య, ఇంత సరదాగా ఉండటాన్ని చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు.

ప్రస్తుతం బాలయ్య గోపీచంద్ మలినేని దర్శకత్వంలో 'NBK 111' (వర్కింగ్ టైటిల్) చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో డింపుల్ హయాతి రెండో హీరోయిన్‌గా నటిస్తోందని ఇప్పటికే వార్తలు వస్తున్నాయి. తాజాగా వీరిద్దరూ కలిసి ఒకే ఈవెంట్‌లో కనిపించడంతో, ఈ రూమర్లు నిజమేనని ఫ్యాన్స్ భావిస్తున్నారు.




# 'రాకా'లో షారుఖ్ ఖాన్?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు మాస్ కమర్షియల్ డైరెక్టర్ అట్లీ కలయికలో తెరకెక్కనున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ 'రాకా' పై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఈ అంచనాలను మరింత పెంచుతూ తాజాగా ఒక బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అట్లీ ఇప్పటికే షారుఖ్‌తో 'జవాన్' వంటి భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. అదే చొరవతో 'రాకా'లో ఒక కీలకమైన అతిథి పాత్ర కోసం షారుఖ్‌ను అడిగారని, అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. అల్లు అర్జున్ స్టైలిష్ యాక్షన్, అట్లీ టేకింగ్, దానికి తోడు షారుఖ్ ఖాన్ చరిష్మా తోడైతే ఈ చిత్రం గ్లోబల్ లెవల్‌లో రికార్డులు సృష్టించడం ఖాయమని మేకర్స్ భావిస్తున్నారు. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.